Eastern Power Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
(An ISO 9001-2008 Certified Company)

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# విద్యుత్ వినియోగదారుల సేవలకు కొత్త కాల్ సెంటర్లు

విశాఖపట్నం,మార్చి 16: విద్యుత్ వినియోగదారులకు విస్తృతంగా సేవలు అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కొత్తగా ఐదు జిల్లాల్లోని తొమ్మిది కాల్ సెంటర్లు ఏర్పాటుచేశారు. కొత్త కాల్ సెంటర్లు బుధవారం (16 మార్చి 2011) నుంచి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. వినియోగదారులకు విద్యుత్ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి సంస్థ సీఎండీ అహ్మద్ నదీమ్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. విశాఖపట్నం నగరంలోని ప్రస్తుతం ఉన్న గాజువాక స్టేజ్ -2 కాల్ సెంటర్ స్థాయిని స్టేజ్-1 స్థాయికి పెంచారు. గాజువాక ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. అలాగే గోపాలపట్నం,పెందుర్తిల్లో ఉన్న స్టేజ్-3 విద్యుత్ కాల్ సెంటర్లను అక్కడినుంచి తొలగించి గాజువాక విద్యుత్ కాల్ సెంటర్‌లో కలిపివేశారు. విజయనగరం పట్టణంలోని ప్రస్తుతం ఉన్న విజయనగరం లైన్స్ కాల్ సెంటర్‌ను తీసివేసి విజయనగరం స్టేజ్ -1 కాల్‌సెంటర్లో కలిపివేశారు. ఏలూరులోని తాడేపల్లి గూడేం గ్రామీణ, ఏలూరు గ్రామీణ, ఏలూరులోని స్టేజ్-1 కాల్ సెంటర్లో కలిపివేశారు.

సంస్థ పరిధిలోని కొత్తగా స్టేజ్ -2 విద్యుత్ కాల్ సెంటర్లురు శ్రీకాకుళం ఆపరేషన్ సర్కిల్‌లో పాతపట్నం, విజయనగరం సర్కిల్‌లో గజపతినగరం, కురుపాం, విశాఖపట్నం సర్కిల్‌లో అచ్చుతాపురం, కె.కోటపాడు, రాజమండ్రి సర్కిల్‌లో పత్తిపాడు,కోరుకోండ, ఏలూరు సర్కిల్‌లో పెనుగొండ,కొయ్యలగూడేంలలో కొత్తగా కాల్ సెంటర్లను ఏర్పాటుచేశారు.

కొత్తగా ప్రాంరభించిన కాల్ సెంటర్లు బుధవారం నుంచి తమ సేవలను వినియోగదారులకు అందించనున్నాయి.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media,
Visakhapatnam,Vizianagaram,Srikakulam,
East Godavari,West Godavari Districts.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:16-03-11